# నయా మాల్

## మడత పెట్టేద్దాం..



**'స్మార్ట్‌ఫోన్'** యుగంలో ప్రస్తుతం 'ఫోల్డ బుల్' హవా నడుస్తున్నది. ఈ క్రమంలోనే చైనాకు చెందిన వీవో.. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. ఇప్పటికే మార్కెట్‌ను శాసిస్తున్న వివిధ సంస్థల ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లకు దీటుగా.. 'వీవో ఎక్స్ ఫోల్డ్3 ప్రో'ను తీర్చిదిద్దింది. ఇప్పటివరకూ వచ్చిన ఫోల్డబుల్ ఫోన్లలో ఇదే అత్యంత పలుచటి ఫోన్‌గా.. ఈ స్మార్ట్‌ఫోన్ రికార్డు సృష్టించింది. ఫోల్డ్ చేసినప్పుడు ఇది కేవలం 11.2 మి.మీ మందం మాత్రమే ఉంటుంది. అంతేకాదు.. అతితక్కువ బరువున్న ఫోల్డబుల్ ఫోన్‌కూడా ఇదే! దీనిబరువు 236 గ్రా. మాత్రమే. 8.03 అంగుళాల 2కె+ రిజల్యూషన్ కలిగిన మెయిన్ స్క్రీన్‌తోపాటు 6.53 అంగుళాల కవర్ స్క్రీన్‌ను ఏర్పాటుచేశారు. స్నాప్‌డ్రాగన్ 8 జెన్3 ప్రాసెసర్, 16జీబీ ర్యామ్, 512 జీబీ స్టోరేజీతోపాటు 5700 ఎంఏహెచ్ బ్యాటరీ, 100వాట్స్ ఫ్లాష్ చార్జింగ్ సపోర్ట్ లాంటి ఫీచర్లు ఉన్నాయి. వీవో స్మార్ట్‌ఫోన్లలో ఉండే మరో అద్భుతమైన ఫీచర్.. కెమెరా. ఇందులోనూ అత్యాధునిక జీజ్ లెన్స్‌తో కూడిన ఇమేజింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేశారు. ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్లలో ఓ రెవెల్యూషన్‌గా వస్తున్న ఈ 'వీవో ఎక్స్ ఫోల్డ్3 ప్రో' ఖరీదు రూ. 1,59,999 vivo.com నుంచి బుక్ చేసుకోవచ్చు.

## ప్యూర్‌గా ప్రయాణం..

**ఎలక్ట్రిక్** స్కూటర్లు, సైకిళ్లకు రోజురోజుకూ డిమాండ్ పెరిగిపోతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని.. 'ప్యూర్ ఈ స్కూటర్' సంస్థ ఓ సరికొత్త మోడల్‌ను మార్కెట్‌లోకి విడుదల చేసింది. అల్ట్రా కాంపాక్ట్ డిజైన్‌తో 'అడ్వాన్స్ ఫ్లెక్స్' ఈ-స్కూటర్లను తీసుకొచ్చింది. 710 వాట్స్ పవర్ మోటార్‌తో గంటకు 25 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. 10 అంగుళాల ట్యూబ్‌లెస్ టైర్లను వాడటం వల్ల దీనికి పంక్చర్ కాదు. ఐపీ 65 రేటింగ్‌తో పుల్లీ వాటర్ ప్రూఫ్. అల్యూమినియం అల్లాయ్‌తో మెయిన్ ఫ్రేమ్‌ను డిజైన్ చేశారు. ఇవి తక్కువ బరువుతో ఎక్కువ దృఢంగా ఉంటాయి. 'ఫ్లెక్స్'లోని ప్రధాన ఫీచర్.. దీని ఫ్రేములను ఫోల్డ్ చేయవచ్చు. సులభంగా మడతపెట్టేసి.. చేతితో పట్టుకొని వెళ్లొచ్చు. 16.2 కేజీల బరువుండే ఈ స్కూటర్.. 120కేజీల బరువును సులభంగా మోయగలదు. ఇక సెక్యూరిటీ ఫీచర్ల విషయానికి వస్తే.. ఫోన్‌లో పిన్ నెంబర్ సెట్‌చేసుకొని లాక్ చేసుకోవచ్చు. 'ప్యూర్' యాప్ నుంచి బ్లూటూత్ ద్వారా ఫోన్‌కు కనెక్ట్ అవుతుంది. 36వాట్స్ లిథియం అయాన్ బ్యాటరీతో వస్తున్న అడ్వాన్స్ ఫ్లెక్స్ ఈ స్కూటర్ ధర. రూ. 69,000. pureelectric.com ద్వారా కొనుగోలు చేయవచ్చు.




## గాల్లో తేలినట్టుండే..

**ప్రఖ్యాత** క్రీడా ఉపకరణాల సంస్థ 'పూమా'.. 'మారథాన్' సిరీస్‌లో 'నైట్రో ఎలైట్2' పేరుతో సరికొత్త రన్నింగ్ షూలను తయారు చేసింది. నిత్యం వాకింగ్, జాగింగ్ చేసేవారితోపాటు ప్రొఫెషనల్ అథ్లెట్ల కోసం రూపొందించిన ఈ బూట్ల బరువు కేవలం 191 గ్రాములు మాత్రమే! వీటిని వేసుకొని రన్నింగ్ చేస్తే.. నిజంగానే గాలిలో తేలిపోయినట్టే అనిపిస్తుంది. వీటి తయారీలో నైట్రో ఎలైట్ ఫోమ్‌ను వాడారు. ఇది పాదాలకు అద్భుతమైన కుషనింగ్ ఇస్తుంది. దీని సోల్‌ను 100శాతం సింథటిక్‌తో తయారు చేయడంవల్ల పాదాలపై ఒత్తిడి ఎక్కువగా పడనీయదు. రూ. 18,999 ధర పలుకుతున్న ఈ రన్నింగ్ షూలు.. in.puma.comతోపాటు అన్ని ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ స్టోర్లలో లభిస్తున్నాయి.



## పిల్లల కోసం ప్రింటర్!

**స్కూళ్లు** ప్రారంభమయ్యాయి. హోమ్‌వర్కుతోపాటు ప్రాజెక్ట్ వర్కులూ మొదలయ్యాయి. కొన్ని కార్పొరేట్ స్కూళ్లలో ఒకటో తరగతి నుంచే.. రోజూ ఏదో ఒక ప్రాజెక్టు వర్క్ ఇస్తుంటారు. వాటిని ప్రింట్ తీయించుకునేందుకు.. తల్లిదండ్రులు జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిరుగుతుంటారు. ఇకపై ఈ తిప్పలు ఉండవు. భారత్‌కు చెందిన 'బ్రదర్' సంస్థ.. ఇంట్లో వాడుకునేలా ఓ బడ్జెట్‌ఫ్రీ ఇంక్‌జెట్ ప్రింటర్‌ను తీసుకొచ్చింది. 'డీసీపీ టీ420 డబ్ల్యూ' పేరుతో వచ్చిన ఈ లేటెస్ట్ ప్రింటర్.. స్కానర్, జిరాక్స్ మెషీన్‌గానూ పనిచేస్తుంది. ముఖ్యంగా స్కూల్, కాలేజీ పిల్లల ప్రాజెక్ట్ వర్క్స్ కోసం చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్లెయిన్, ఇంక్‌జెట్, గ్లాసీ, రీసైకిల్డ్ పేపర్లపై ప్రింట్ చేస్తుంది. ఏ4, లెటర్, ఏ5 సైజుల్లోని పేపర్లతోపాటు ఫొటోలు ప్రింట్ చేయడానికి కూడా అనుకూలంగా ఉంటుంది. మామూలు పేపర్లపైనే కాదు.. గ్లాసీ పేపర్‌పై ఫొటోలను ప్రింట్ తీస్తుంది. వైఫై, వైర్‌లెస్ డైరెక్ట్, యూఎస్‌బీ 2.0తో విండోస్‌తోపాటు మ్యాక్ కంప్యూటర్‌కు కనెక్ట్ అవుతుంది. 6.4కేజీల బరువుండే ఈ ప్రింటర్‌ను పిల్లలు కూడా సులభంగా మెయింటేన్ చేయవచ్చు. 64ఎంబీ ఇన్‌బిల్ట్ మెమొరీతో ఉన్న ఈ ప్రింటర్ ధర. రూ. 15,990. brother.in ద్వారా కొనుగోలు చేయవచ్చు.

